# 1. పోషణ – పోషకాహార వ్యవస్థ

1. కిరణజన్య సంయోగక్రియను పిండి పదార్థ ఉత్పత్తిని బట్టి నిర్ధారిస్తాం. కానీ గ్లూకోజ్ ఉత్పత్తి పైన కాదు. ఎందుకంటే? ( )

ఎ. పిండి పదార్థం కిరణజన్య సంయోగక్రియలో మధ్యస్థ పదార్థం

బి. కిరణజన్య సంయోగక్రియలో గ్లూకోజ్ ఏర్పడిన వెంటనే పిండి పదార్థంగా మారుతుంది.

సి. పిండి పదార్థం నీటిలో కరుగుతుంది.

డి. చక్కెరను పరీక్షించలేము

2. ఆకులోని పిండి పదార్థ పరీక్ష నిర్వహించడానికి ఉపయోగించే రసాయనిక పదార్థం ఏది? ( )

ఎ. మిథిలేటెడ్ స్పిరిట్ బి. అయోడిన్

సి. ఎ మరియు బి డి. ఏదీకాదు

3. కిరణజన్య సంయోగక్రియలో జరిగే శక్తి మార్పు ఏది? ( )

ఎ. కాంతిశక్తి ఉష్ణశక్తిగా మారడం బి. కాంతిశక్తి రసాయనిక శక్తిగా మారడం

సి. కాంతిశక్తి విద్యుత్ శక్తిగా మారడం డి. ఉష్ణశక్తి రసాయనిక శక్తిగా మారడం

4. కాంతి చర్య జరిగే చోటు ఏది? ( )

ఎ. క్లోరోప్లాస్టులోని గ్రానాలో బి. క్లోరోప్లాస్టులోని స్ట్రోమాలో

సి. మైటో కాండ్రియాలో డి. గాల్జీ సంక్లిష్టంలో

5. పత్రాలలో ఆకుపచ్చటి పత్రహరితం అవసరం ఎందుకంటే? ( )

ఎ. నీటిని హైడ్రోజన్ మరియు ఆక్సీజన్‌గా విడగొట్టడానికి

బి. ఆకుపచ్చటి కాంతిని బహిర్గతం చేయడానికి

సి. కాంతిశక్తిని గ్రహించడానికి

డి. పైవేవీ కావు

6. గోధుమ పిండిలోని పిండి పదార్థాన్ని పరీక్షించడానికి పదార్థాల్ని ఏ విధంగా కలుపుతాం ?(    )

ఎ. ముందు లాలాజలం తర్వాత అయోడిన్    బి. ముందు లాలాజలం తర్వాత జైలీన్

సి. ముందు అయోడిన్ తర్వాత లాలాజలం    డి. ముందు జైలీన్ తర్వాత అయోడిన్

7. హరిత రేణువులో కిరణజన్య సంయోగక్రియ జరిగి పిండి పదార్థం తయారవుతాయి. ఒకవేళ ఆకులలో హరిత రేణువే లేకపోతే ఏమవుతుంది?    (    )

ఎ. కార్బోహైడ్రేట్ల తయారీ జరుగదు    బి. మొక్క చనిపోతుంది.

సి. మొక్క బాగా పెరుగుతుంది.    డి. పైవన్నీ

8. కిరణజన్య సంయోగక్రియకు $Co_2$ అవసరమని నిరూపించే ప్రయోగంలో, సీసాలోని పొటాషియం హైడ్రాక్సైడ్ (**KOH**) చేసే పని ఏమిటి?    (    )

ఎ. ఆకులోని పత్రహరితాన్ని పీల్చివేయడం    బి. సీసాలోని గాలిని పీల్చివేయడం

సి. సీసాలోని తేమని పీల్చివేయడం    డి. సీసాలోని $Co_2$ను పీల్చివేయడం

9. కిరణజన్య సంయోగక్రియ ప్రయోగంలో మొక్కను 48 గంటలు చీకటిలో ఉంచడానికి గల కారణం ఏమిటి? (  )

ఎ. పత్రాల నుండి ఆకుపచ్చటి పదార్థాన్ని తొలగించడానికి    బి. పత్రాల నుండి పిండి పదార్థాన్ని తొలగించడానికి

సి. కిరణజన్య సంయోగక్రియ జరగలేదని నిరూపించడానికి    డి. పిండి పదార్థం ఆకులలో లేదని తెలుసుకోవడానికి

10. క్రిందివానిలో స్వయం పోషకాల పోషణ క్రియలతో సంబంధం లేనిది ఏది?    (    )

ఎ. ATP    బి. NADP    సి. NADPH    డి. ATGC

11. హిల్ చర్యను కాంతి విశ్లేషణ చర్య అనుటకు కారణం ఏమిటి?    (    )

ఎ. కాంతి ద్వారా క్లోరోప్లాస్టు అణువు విశ్లేషణ చెందుతుంది

బి. కాంతి ద్వారా నీటి అణువు విశ్లేషణ చెందుతుంది

సి. నీటిలోని హైడ్రోజన్ అయానులు హైడ్రాక్సాల్ అయానులుగా మారతాయి.

డి. హైడ్రోజన్ అయానులు హైడ్రాక్సీల్ అయానులుగా కలిసి నీరు ఏర్పడుతుంది.

12. కస్క్యూటా యొక్క పరాన్న జీవ పోషణ జరపడానికి కారణం ఏది? ( )

ఎ. పత్రాలు లేకపోవడం బి. వేర్లు లేకపోవడం

సి. కాండం సన్నగా ఉండటం డి. నీళ్లు సరిగా గ్రహించలేక పోవడం

13. పత్రహరితంలో ఉండే మూలక లోహం ఏది? ( )

ఎ. కాల్షియం బి. మెగ్నీషియం సి. జింక్ డి. ఐరన్

14. క్రింది వ్యాఖ్యల ఆధారంగా సమాధానం గుర్తించండి.

(i) హరిత రేణువులు సరళ అకర్బన పదార్థాలను సంక్లిష్ట అణువులుగా మారుస్తాయి.

(ii) ఇందుకు కాంతిశక్తి కూడా ఉపయోగపడుతుంది

ఎ. (i),(ii) సత్యాలు బి. (i) సత్యం, (ii) అసత్యం

సి. (i) అసత్యం, (ii) సత్యం డి. (i), (ii) అసత్యాలు

15. కాంతి చర్యలో కాంతిశక్తి రసాయన శక్తిగా మారడం, నీటి అణువు విచ్ఛిన్నమవడం, $Co_2$ అణువు గ్లూకోజుగా సంశ్లేషించబడటం, ఈ చర్యలు ఎక్కడ జరుగుతాయి? ( )

ఎ. మైటోకాండ్రియా బి. కణద్రవ్యం సి. హరిత రేణువు డి. పత్రరంధ్రం

16. హరిత రేణువులో ఉండే ద్రవ భాగం ఏది? ( )

ఎ. థైలకాయిడ్ బి. గ్రానా సి. ఆవర్ణిక డి. పత్రరంధ్రం

17. కిరణజన్య సంయోగక్రియలో $Co_2$ను గ్రహించే ఆకులోని భాగం ఏది? ( )

ఎ. ఆకు ఈనె బి. పత్ర రంధ్రం సి. రక్షక పత్రాలు డి. మూలకేశాలు

18. కిరణజన్య సంయోగక్రియ రేటు క్రింది వాటిలో దేనితో ప్రభావితం కాదు? ( )

ఎ. ఉష్ణోగ్రత బి. కార్బన్ డైఆక్సైడ్ గాఢత సి. కాంతి తీవ్రత డి. ఆర్ద్రత

19. మొక్కలు తయారుచేసుకునే ఆహారం నిల్వ చేయబడే రూపం ఏది? ( )

I. పిండి పదార్థం II. ప్రోటీన్స్ III. లిపిడ్స్ IV. విటమిన్

ఎ. I మరియు II బి. II మరియు III సి. I మరియు III డి. I, II మరియు III

20. గరిష్ఠ కిరణజన్య సంయోగక్రియను తెలిపిన శాస్త్రవేత్త ఎవర? ( )

ఎ. ఇంజిన్ హౌస్ బి. లేవోయిజర్ సి. ప్రీస్ట్లీ డి. ఎంగల్మాన్

21. ఆకుపచ్చని మొక్కలలో కిరణజన్య సంయోగక్రియను ఏ సమయంలో పరీక్షిస్తారు? ( )

ఎ. ఉదయాన్నే

బి. మొక్కను 4–5 గంటలు చీకటిలో ఉంచిన తర్వాత

సి. మొక్కను 2–3 గంటలు సూర్యకాంతిలో ఉంచిన తర్వాత

డి. ఏ సమయంలో అయినా సరే

22. మెల్విన్ కాల్విన్ ఏ పరిశోధనకు గాను నోబెల్ బహుమతి పొందారు? ( )

ఎ. కాంతి చర్య బి. కార్బన్ స్థాపన సి. వాయు వినిమయం డి. ఫోటాన్‌లు

23. మొక్కలు ఆకుపచ్చ రంగులో ఉంటాయి. ఎందుకంటే? ( )

ఎ. అవి ఆకుపచ్చ కాంతిని వక్రీభవిస్తాయి బి. అవి ఆకుపచ్చ కాంతిని శోషిస్తాయి

సి. అవి ఆకుపచ్చని కాంతిని పరావర్తనం చేస్తాయి. డి. అవి అతినీల లోహిత కాంతిని శోషించలేవు

24. కాంతి ద్వారా నీటి అణువు విచ్ఛిన్నం చెందడాన్ని నిరూపించినది ఎవరు? ( )

ఎ. జోసఫ్ ప్రీస్ట్లీ బి. ఎంగర్‌మెన్ సి. రాబర్ట్ హిల్ డి. లేవోయిజర్

25. నిష్కాంతి చర్యలు (కార్బన్ స్థాపన) ఎక్కడ జరుగుతాయి? ( )

ఎ. గ్రానాలో బి. స్ట్రోమాలో సి. కణ ద్రవ్యంలో డి. మైటోకాండ్రియాలో

26. కస్కూటా మొక్క ఒక............ ( )

ఎ. స్వయం పోషకం బి. పరాన్న జీవి సి. పూతికాహారి డి. సహజీవనకారి

27. హాస్టోరియా అంటే ఏమిటి? ( )

ఎ. పత్రం బి. కాండం సి. వేరు డి. పైవన్నీ

28. పుట్టగొడుగు (**mushroom**) అనేది ఒక ( )

ఎ. పరాన్నజీవి బి. పూతికాహారి సి. స్వయం పోషకం డి. సహజీవనకారి

29. ''ఆహార కర్మాగారం''గా పిలవబడే మొక్కలోని భాగం ఏది? ( )

ఎ. ఆకు బి. కాండం సి. వేరు డి. పువ్వు

30. పిండి పదార్థం (స్టార్చ్) యొక్క ఉనికిని గుర్తించే రంగు ఏది? ( )

ఎ. పసుపు – ఎరుపు బి. నీలి – నలుపు సి. తెలుపు డి. పసుపు

31. హైడ్రిల్లా మొక్కల ప్రయోగం ఏ వాయువు ఉనికిని గుర్తించడానికి చేస్తారు? ( )

ఎ. కార్బన్ డై ఆక్సైడ్ బి. ఆక్సీజన్ సి. హైడ్రోజన్ డి. నైట్రోజన్

32. కిరణజన్య సంయోగక్రియలో ఏర్పడే మధ్యస్థ పదార్థం ఏది? ( )

ఎ. NADPH బి. రిబ్యులోజ్ 1,5 డై ఫాస్ఫేట్ సి. PGA డి. ATP

33. ఏకకణ జీవులలో ఆహార సేకరణ పద్ధతి ఏది? ( )

ఎ. శరీర ఉపరితలం ద్వారా బి. నోటి ద్వారా సి. రిక్తికల ద్వారా డి. దంతాల ద్వారా

34. ఆహార సేకరణకు మిథ్యాపాదాలను ఉపయోగించే జీవి ఏది? ( )

ఎ. యూగ్లీనా బి. పేరమీషియం సి. అమీబా డి. క్లామిడోమోనాస్

35. జీర్ణక్రియలో భాగంగా ఆహార రిక్తికలను ఏర్పరుచుకునే జీవి ఏది? ( )

ఎ. పేరమీషియం బి. అమీబా సి. యూగ్లీనా డి. హైడ్రా

36. శైలికల ఆధారంగా ఆహారాన్ని సేకరించుకునే జీవి ఏది? ( )

ఎ. అమీబా బి. హైడ్రా సి. యూగ్లీనా డి. పేరమీషియం

37. అత్యధికంగా పూతికాహార జీవులు ఏ తరగతికి చెందుతాయి? ( )

ఎ. ప్రోటోజువాలు బి. శైవలాలు సి. శిలీంధ్రాలు డి. పైవేవీ కావు

38. మానవునిలో ఎన్ని జతల లాలాజల గ్రంథులు ఉంటాయి? ( )

ఎ. 1 బి. 2 సి. 3 డి. 4

39. లాలాజలంలో ఉండే ఎంజైమ్ ఏది? ( )

ఎ. టయలిన్ (అమైలేజ్) బి. పెప్సిన్ సి. ట్రిప్సిన్ డి. లైపేజ్

40. ఎంజైములు లోపించిన జీర్ణరసం ఏది? ( )

ఎ. జఠర రసం బి. ఆంత్ర రసం సి. పైత్యరసం డి. లాలాజలం

41. లాలాజల అమైలేజ్ ఏ సంక్లిష్ట పదార్థాలను సరళ పదార్థాలుగా మార్చుతుంది? ( )

ఎ. ప్రోటీనులు బి. కార్బోహైడ్రేటులు సి. కొవ్వులు డి. విటమినులు

42. జఠర రసంలో ఉండే ఆమ్లం ఏది? ( )

ఎ. సల్ఫ్యూరికామ్లం బి. హైడ్రోక్లోరికామ్లం సి. నత్రికామ్లం డి. పాస్ఫారికామ్లం

43. ఈ క్రింది వానిలో తప్పుగా జతచేయబడినది గుర్తించండి ( )

ఎ. లాలాజలం – టయలిన్ బి. క్లోమరసం – ట్రిప్సిన్

సి. పైత్యరసం – లైపేజ్ డి. ఆంత్రరసం – పెప్టిడేస్

44. జీర్ణాశయంలో ఏర్పడే అల్సర్లకు కారణం ఏది? ( )

ఎ. ఒత్తిడి బి. బ్యాక్టీరియా సి. ఆమ్లం డి. పైవన్నీ

45. క్రింది వాటిలో నీటిలో కరిగే విటమినులు గుర్తించండి ( )

ఎ. A, D, E, K బి. B, C సి. A, B, E, K డి. A, D

46. సూర్యోదయాన్నే ఉషాకిరణాల నుండి లభించే విటమిన్ ఏది? ( )

ఎ. B బి. A సి. D డి. E

47. జీర్ణవ్యవస్థలో ఉండే బ్యాక్టీరియా (ఇ–కొలై) సంశ్లేషణ చేసే విటమిన్ ఏది? ()

ఎ. విటమిన్ – $B_{12}$ బి. విటమిన్ – $B_6$ సి. విటమిన్ – $B_3$ డి. విటమిన్ – $B_1$

48. 'పెర్నీషియస్ ఎనీమియా' వ్యాధి ఏ విటమిన్ లోపం వల్ల కలుగుతుంది?

ఎ. ఫోలికామ్లం బి. సయానకోబాలమిన్ సి. ఆస్కార్బిక్ ఆమ్లం డి. కాల్సిఫెరాల్

sakshieducation.com

# KEY

1. బి 2. బి 3. బి 4. ఎ 5. సి 6. ఎ 7. డి 8. డి 9. బి 10. డి

11. బి 12. బి 13. బి 14. ఎ 15. సి 16. సి 17. బి 18. డి 19. డి 20. డి

21. డి 22. బి 23. సి 24. సి 25. బి 26. బి 27. సి 28 బి 29. ఎ 30. బి

31. బి 32. బి 33. ఎ 34. సి 35. బి 36. డి 37. సి 38. సి 39. ఎ 40. సి

41. బి 42. బి 43. సి 44. డి 45. బి 46. సి 47. ఎ 48. బి

## Bit Questions

1. కిరణజన్య సంయోగక్రియలో మొక్క బరువు పెరగడానికి ముఖ్య కారకం నీరు అని తెలిపినది ఎవరు?

– జేబీ వాన్ హెల్మాంట్

2. సమస్త జీవకోటికి ఆహారం అందించే వనరులు మొక్కలైతే, మొక్కలు జరిపే అతి ముఖ్యమైన క్రియ ఏది?

– కిరణజన్య సంయోగక్రియ

3. కిరణజన్య సంయోగక్రియకు సమీకరణం ప్రతిపాదించిన శాస్త్రవేత్త ఎవరు?

– సీబీ వాన్ నైల్ (1931)

4. కిరణజన్య సంయోగక్రియలో ఏర్పడే 'గ్లూకోజ్' సంకేతం?

– $C_6H_{12}O_6$

5. ఆక్సిజన్ వాయువును కనుగొన్న శాస్త్రవేత్త ఎవరు?

– జోసెఫ్ ప్రీస్ట్లీ (1770)

6. జీవులకు ప్రాణవాయువు లాంటి 'ఆక్సిజన్'కు పేరు పెట్టినది ఎవరు?

– లేవోయిజర్ (1775)

7. కాంతి సమక్షంలోనే మొక్కలు ఆక్సిజన్‌ను విడుదల చేస్తాయని తెలిపిన శాస్త్రవేత్త ఎవరు?

– జాన్ ఇంజిన్ హౌస్ (1779)

8. ఆకులోని ఆకుపచ్చని పదార్థం 'పత్రహరితం'గా గుర్తించిన శాస్త్రవేత్తలు ఎవరు?

– పెల్లిటియర్ మరియు కావన్టో (1817)

9. కాంతి కిరణాలలో ఉండే శక్తిని ఏమని పిలుస్తారు?

– క్వాంటం శక్తి

10. కిరణజన్య సంయోగక్రియకు అవసరమైన కాంతి దైర్ఘ్యం ఎంత?

– 400 – 700 nm మధ్య

11. కాంతి చర్యలో ఏర్పడే అంత్య పదార్థాలు ఏవి?

– ATP, NADPH

12. మొక్కలలో ఉన్న అధికమైన నీటిని పత్రాల ద్వారా బయటికి పంపించే క్రియ (భాష్పోత్సేకం)ను వివరించిన శాస్త్రవేత్త ఎవరు?

– స్టీఫెన్ హేల్స్

13. కీటకాహార మొక్కలు ఏవి?

– డ్రాసిరా, యుట్రిక్యులేరియా, నెపంథిస్

14. కొన్ని ఆకుపచ్చని మొక్కల్లో వాయు వినిమయానికి తోడ్పడే లెంటిసెల్స్ ఎక్కడ ఉంటాయి?

– కాండం మీద

15. అయోడిన్ కారకంతో చేసే పిండి పదార్థ పరీక్షలో పిండి పదార్థాన్ని సూచించే వర్ణం ఏది?

– నీలి నలుపు

16. కిరణజన్య సంయోగక్రియకు తోడ్పడే క్లోరోప్లాస్టును వేరుచేసిన శాస్త్రవేత్త ఎవరు?

– డేనియల్ ఆర్నాన్ (1954)

17. కిరణజన్య సంయోగక్రియకు అనుకూలమైన కాంతి కిరణాలు ఏవి?

– ఎరుపు మరియు నీలిరంగు కాంతి కిరణాలు

18. క్లోరోఫిల్ కణంలోని ప్రత్యేక కణాంగాలలో మాత్రమే ఉంటుందని గుర్తించిన వారు?

– జూలియస్ వాన్

19. క్లోరోఫిల్ –ఎ వర్ణదం కలిగిన రంగు ఏది?

– నీలి ఆకుపచ్చ

20. క్లోరోఫిల్ –బి వర్ణదం కలిగిన రంగు ఏది?

– పసుపు – ఆకుపచ్చ

21. కిరణజన్య సంయోగక్రియలో వాయువుల శోషణ రేటు దేనిపై ఆధారపడుతుంది?

– పత్రరంధ్రాల సంఖ్య

22. ఏకకణ జీవులలో జీర్ణక్రియా విధానం ఏ పద్ధతిలో గోచరిస్తుంది?

– వ్యాపనం

23. పరాన్న జీవనాన్ని గడిపే జీవులు ఏవి?

– కస్క్యూటా, పేను, జలగ, బద్దెపురుగు

24. పూతికాహారులుగా జీవించే వాటికి ఉదాహరణలు తెల్పండి

– కుక్కగొడుగులు, రొట్టెబూజులు, ఈస్టులు

25. నిర్దిష్టమైన శరీర ఆకృతిలేని ఏకకణ జీవి ఏది?

– అమీబా

26. **Slipper animal cule** (కాలిచెప్పు ఆకారం గల జీవి) అని ఏ జీవిని పేర్కొంటారు?

– పేరమీషియం

27. ఆహారనాళం గుండా ఆహారం ప్రయాణించే విధానం ఏది?

– పెరిస్టాలిక్ చలనం

28. ఆహారంలోని 'కైమ్' జీర్ణాశయం నుండి చిన్న ప్రేగులోకి వెళ్లుటను నియంత్రించే కండరాలు ఏవి?

– వలయాకార సంవరిణి కండరాలు (phyloric spincton)

29. క్లోమరసంలోని ట్రిప్సిన్, లైపేజ్ ఎంజైములు వేటిని జీర్ణం చేస్తాయి?

– ప్రోటీన్లు, కొవ్వులను

30. శరీరానికి స్వల్ప మోతాదులో అవసరమైన సూక్ష్మపోషకాలను 'విటమినులు' అని పేరు సూచించినది ఎవరు?

– ఫంక్ (1912)

31. క్రొవ్వులో కరిగే విటమినులు ఏవి?

- A, D, E, K

32. ప్రపంచ జనాభాలో మూడింట రెండు వంతుల మంది ఏ వ్యాధులతో బాధపడుతున్నారు?

– న్యూనతా వ్యాధులు (పోషకాహారలేమి)

33. వైద్యుడు శస్త్రచికిత్సలో ఉపయోగించే ఇంజక్షన్‌లో ఏ విటమిన్ ఉంటుంది?

– విటమిన్ – కె

34. 'యాంటీ స్టెరిలిటీ' విటమిన్‌గా దేనిని పేర్కొంటారు?

– – విటమిన్ – ఇ

35. ఆహారంలో స్థూల పోషకాలు అంటే ఏవి?

– కార్బోహైడ్రేట్లు

36. జీవశాస్త్రీయంగా పరిపూర్ణ ప్రోటీన్లుగా పరిగణించే పదార్థాలు?

– మాంసం, పాలు, గుడ్లు

37. మనదేశంలో జాతీయ పోషకాహార సంస్థ (ఎన్ఐఎన్) ఎక్కడ ఉంది?

– హైదరాబాద్

38. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం ఎప్పుడు ప్రవేశపెట్టారు?

– జనవరి 2, 2003

39. మధ్యాహ్న భోజన పథకంలో ప్రతి విద్యార్థికి ఎన్ని కాలరీల శక్తినిచ్చే ఆహారం అందజేస్తారు?

– 300

sakshieducation.com

40. ఒక గ్రాము గ్లూకోజ్ ఎంత శక్తినిస్తుంది?

– 4 కిలోకేలరీలు

41. ఒక గ్రాము కొవ్వు ఎన్ని కిలో కేలరీల శక్తిని విడుదల చేస్తుంది?

– 9.45

42. మనకు రోజుకు ఎన్ని మిల్లీగ్రాముల కాల్షియం అవసరం?

– 400–500 వరకు

43. అత్యధిక ప్రోటీన్లు కలిగిన శాఖాహార పదార్థాలు కలిగినది ఏవి?

– సోయాచిక్కుడు

44. శరీరంలో ఏ భాగాలలో అధికమైన కొవ్వు నిల్వ ఉంటుంది?

– ఎడిపోజ్ కణాలలో

45. గాయాలు మానడానికి సహాయపడే విటమిన్?

– సి (ఆస్కార్బిక్ ఆమ్లం)

46. రక్తం గడ్డకట్టడానికి అవసరమైన విటమిన్ ఏది?

– కె

47. మానవ జీర్ణవ్యవస్థలో జీర్ణం కాని కార్బోహైడ్రేటు ఏది?

– సెల్యులోజ్ (సంక్లిష్ట చక్కెర అణువు)

48. పిల్లల్లో ప్రోటీన్ లోపం వల్ల కలిగే వ్యాధి ఏది?

– క్వాషియార్కర్

49. మనం తీసుకునే ఆహారంలో అయోడిన్ లోపం వల్ల కలిగే వ్యాధి?

– సామాన్య గాయిటర్

50. కాళ్లు, చేతులు సన్నబడి, ప్రక్కటెముకలు ప్రస్ఫుటంగా కనిపించే శిశు వ్యాధి?

– మెరాస్మస్ (కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్ల లోపం)

51. కొల్లాజెన్ ఏర్పడటానికి అవసరమైన విటమిన్ ఏది?

– విటమిన్ – సి

52. చిన్నపిల్లలకు మాత్రమే అవసరమైన ఆవశ్యక అమైనో ఆమ్లం?

– హిస్టిడిన్

53. విటమిన్–కె యొక్క శాస్త్రీయ నామం?

– ఫిల్లో క్వినోన్

54. బి$_{12}$ విటమిన్ యొక్క శాస్త్రీయ నామం?

– సయానకోబాలమిన్

55. దంతాల, ఎముకల పటిష్టతను పెంచే ఖనిజ లవణాలు ఏవి?

– కాల్షియం, ఫాస్ఫరస్

56. చర్మంపై పొలుసుల్లా పగుళ్లు ఏర్పడటానికి (పెల్లాగ్రా) ఏ విటమిన్ లోపం కారణం?

– నియాసిన్ (బి3)

57. వృక్ష సంబంధ ఆహార పదార్థాలలో విటమిన్ – ఎ ఏ రూపంలో ఉంటుంది?

– కెరాటిన్

58. మానవ శరీరంలోని రక్తంలో ఐరన్ శాతం ఎంత?

– 60–70 శాతం

59. మన శరీరానికి అధిక శక్తినిచ్చే పోషక పదార్థాలు ఏవి?

– కొవ్వులు

60. వివిధ పదార్థాలలోని చక్కెరలు

పాలు – లాక్టోజ్

చెరకు – సుక్రోజ్

పండ్లు – ఫ్రక్టోజ్ .

దాన్యం – స్టార్చ్

జంతువుల్లో – గ్లైకోజన్

61. మలబద్ధకాన్ని నిరోధించుటకు ఆహారంలో ఎటువంటి పదార్థాలు తీసుకోవాలి?

– పీచుపదార్థాలు

62. జీర్ణక్రియలో మిశ్రమ గ్రంథిగా దేనిని పేర్కొంటారు?

– క్లోమం

63. మానవ జీర్ణవ్యవస్థలో అతి పెద్ద గ్రంథి ఏది?

– కాలేయం

sakshieducation.com